# 3

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# అది కావలసియున్నదా?

పరిశుద్ధాత్మ మనకు ప్రసాదించిన రికార్డుననుసరించి, "సంఘంలో చేరడాన్ని గూర్చి" పెంతెకొస్తు దినాన క్రీస్తు శిష్యులుగా చేయబడిన ఏ ఒక్కరును సంప్రదించబడలేదు. ఆ దినాల్లో "సంఘ సంబంధానికి సంబంధించి" ఏలాటి యిష్టా యిష్టాలకు తావు లేకుండింది. "మీ యిష్టమైన సంఘంలో చేరండి" అని "నూతనంగా మారిన ఎవరితోను" ఏ సువార్తికుడును చెప్పలేదు. అప్పుడు ఒకే ఒక సంఘముంది. రక్షింపబడిన వారందరు దానికి సంబంధించినవారైయున్నారు – దానిలో వారు "చేరినందున" కాదు, వేరొక సంఘానికి బదులు వారు దీనిని కోరుకున్నందువలన కాదు, కాని వారు ప్రభువు యొక్క ప్రశస్తమైన రక్తంచే కొనబడినందుననే వారు దానిలో ఉన్నారు. అది ఆయనదై ఉన్నందున, వారు అతని ప్రజలతో చేర్చబడ్డారు; ఆ శరీరము ప్రభువుచే సృజింపబడింది; రక్షింపబడుతున్నవారిని అనుదినం ప్రభువు వారితో చేర్చుతున్నాడు. యెరూషలేములోని సంఘము, భూమిమీద రక్షింపబడిన జనులతో కూడినదైయుంది.

ఇప్పుడు, మతపరంగా మాట్లాడితే, ఆది క్రైస్తవులు క్రైస్తవులు గాక మరేమీ కారు. వారు ఏ మతశాఖకు చెందినవారు కారు. వారు కేవలం రక్షింపబడిన దేవుని సంఘానికి చెందిన మతశాఖలతో నిమిత్తం లేని క్రైస్తవులైయున్నారు. వారు ఇలా ఎందుకున్నారంటే, దేవుడు వారిని తన సంఘానికి చేర్చుకున్నాడు. వారు ఆ విధంగా మాత్రమే జీవించి చనిపోయినట్లయితే, అలాగున నేను కూడా జీవించి మరణించే హక్కు – ఆది క్రైస్తవులవలె జీవించి మరణించే హక్కు నాకు లేదనేవారు ఎవరు? వారివంటి క్రైస్తవుడను నేనైయుండే హక్కును ఎవడు కాదంటాడు, అది నా అత్యవసరమైన బాధ్యత కాదని ఎవరంటారు?

పరిశుద్ధాత్మను నేను నమ్మకంగా వెంబడించువాడనై, ఆ క్రైస్తవులకంటె నేను అధికుడనై ఉండగలనా? భూమిమీద నివసించిన మొదటి శతాబ్దపు క్రైస్తవులు మతశాఖల విధానం నుండి దూరంగా ఉన్నారు. పరిశుద్ధాత్మ వారిని ఆలాగున నడిపించి ఉండినట్లయితే, ఆత్మ యొక్క నాయకత్వంనుండి తొలిగి మతశాఖలకు సంబంధించిన క్రైస్తవుడైయుండ అవసరముందా? అది యితరులకు యివ్వలేని హక్కును క్రైస్తవుడు, కేవలం క్రైస్తవుడు మాత్రముగానే ఉండవలసిన బాధ్యతగా ఉంది; మరి యింకా ఏ యితర మార్గంలోను పరిశుద్ధాత్మను నేను నమ్మకంగా వెంబడించలేను. మతశాఖలకు సంబంధించిన పేరు నా మీద రుద్దుకొనకుండునట్టును; యితరులను క్రైస్తవులు కానివారుగా చేస్తున్న నేరం మోపబడకుండునట్టును, పరిశుద్ధాత్మ బోధను అనుసరించేలా, మరి ఏ యితర మార్గాన్ని అనుసరింపకుండను నమ్మకంగా నిలిచియుండగలను గదా?

తాను రక్షింపబడగలుగునట్లు సాధ్యమైన ప్రతి ఆత్మను క్రీస్తు రక్తము చెంతకు చేర్చే బాధ్యత పరలోకం నా మీద పెట్టింది. ప్రతి ఆత్మను పరిశుద్ధమైన, క్షేమమైన దేవుని ఆత్మయొక్క నాయకత్వం క్రిందికి నడిపించే బాధ్యత నాపై ఉంది. దేవుని ఆత్మచేత చేయబడిన క్రైస్తవులు మతశాఖలకు సంబంధంలేని క్రైస్తవులై ఉన్నందున, దేవుని ఆనందింపజేయగోరు ప్రతి ఒక్కరిని – క్రొత్త నిబంధన కాలంలో పరిశుద్ధాత్మ జనులను నడిపిస్తుండగా – క్రైస్తవులు ఉన్న రీతిని – సహాయపడి ప్రోత్సహించడం నా బాధ్యత కాదా? ఈ కారణాన్ని బట్టి, క్రైస్తవులుగా ఉండగోరిన ప్రతి ఒక్కరిని నేను హెచ్చరించున దేమనగా – తొలి దినాలలో పరిశుద్ధాత్మ క్రైస్తవులను నడిపించిన విధంగానే – మతశాఖల పేర్లను లాగివేసికొని, వాటితో ఎట్టి సంబంధములేక ఉండాలని కోరుతున్నాను. పరిశుద్ధాత్మను అనుసరించుచున్నప్పుడు, ఏ క్రైస్తవుడును మతశాఖలతో సంబంధం గాని, సహవాసం గాని చేయలేడు. ఎందుకంటె, పరిశుద్ధాత్మ ఎన్నడును ఒకని మతశాఖ ల్లోనికి నడిపించదు.

ఈ కాలంలో, పరిశుద్ధాత్మ మతశాఖల విధానానికి స్థాపకుడా అనేది ప్రశ్న కాదు కాని, ఆయన దానికి స్థాపకుడు కాదు అనేది నిశ్చయం. అయితే, యిప్పటి ప్రశ్న ఏమంటే – “పరిశుద్ధాత్మ బోధవలన [క్రైస్తవులుగా] చేయబడిన వారివలె, కేవలం క్రైస్తవుడుగా ఉండ నేను సంతృప్తి చెందుతున్నానా?” నాకు నేను వేసికొనవలసిన ప్రశ్న ఏమంటే – “పరిశుద్ధాత్మ యొక్క తేటైన సరళతతో నేను తృప్తుడనైయున్నానా లేక ఆయన దైవికమైన మాదిరిని గౌరవించని బాధ్యతను చేపట్ట నిష్టపడుతున్నానా?” తన సేవకులగునట్లు దేవుడు బలవంతం చేయక వారి ఇష్టానుసారం విడిచిపెడతాడనేది నిశ్చయం. అయితే కొందరు మనుష్యులు మతంలో దైవ జ్ఞానం కంటె మనుష్యుల జ్ఞానాన్ని కోరుకుంటారు (ఆ జ్ఞానానికి ప్రతిఫలంగా వచ్చిందే నేటి మతశాఖల పద్ధతి). దేవుడు దీనికి వారిని విడిచిపెట్టినా, ఆయన యిలా హెచ్చరిక చేస్తాడు,

> అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము (ప్రసంగి 11:9బి).

> కాబట్టి ఇశ్రాయేలీయులారా, మీరు బ్రతికి మీ పితరుల దేవుడైన యెహోవా మీకిచ్చుచున్న దేశములోనికి పోయి స్వాధీనపరచుకొనునట్లు, మీరు అనుసరింపవలసిన విధులను కట్టడలను నేను మీకు బోధించుచున్నాను వినుడి. మీ దేవుడైన యెహోవా ఇచ్చిన ఆజ్ఞలను మీ కాజ్ఞాపించుచున్నాను. వాటిని గైకొనుటయందు నేను మీ కాజ్ఞాపించిన మాటతో దేనిని కలుపకూడదు, దానిలోనుండి దేనిని తీసివేయకూడదు (ద్వితీయో. 4:1, 2).

> నేను మీ కాజ్ఞాపించుచున్న ప్రతి మాటను అనుసరించి చేయవలెను. దానిలో నీవు ఏమియు కలుపకూడదు దానిలోనుండి ఏమియు తీసివేయకూడదు (ద్వితీయో. 12:32).

> ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును (మత్తయి 7:21).

> క్రీస్తుబోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకుసాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు (2 యోహాను 9).

> ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపినయెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగుజేయును; ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసినయెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలులేకుండ చేయును (ప్రకటన 22:18, 19).

తన ఉపదేశమంతటిలో, తన బోధకు కలపడాన్ని, తీసివేయడాన్ని మార్పులు చేయడాన్ని, సరిదిద్దడాన్ని దృఢమైన పదజాలంతో పరిశుద్ధాత్మ తీవ్రంగా ఖండించాడు. మనం మరణిస్తామని ఎంత నిశ్చయంగా ఎరుగుదుమో యిది కూడా అంతే నిశ్చయంగా తెలిసికోగలుగుతాం. మనిషికున్న బేధోపాయాల గందరగోళం వల్ల నిష్కపటమైన క్రైస్తవ్యానికి మతశాఖల విధానం ఏర్పడింది. యేసు మృతులలోనుండి లేచాడనేది ఎంత నిశ్చయమో యిది కూడా అంతే నిశ్చయం. తన పనికి ఏదైనా చేర్చబడడాన్ని పరిశుద్ధాత్మ నిషేధిస్తాడు. శాఖల విభజన లేని క్రైస్తవ్యాన్ని మాత్రమే క్రీస్తు యిచ్చాడు. భక్తిగల హృదయాలు – మతంలో దేవుని ఆత్మనే వెంబడించ తీర్మానించుకున్న హృదయాలు – మతశాఖలతో కూడిన క్రైస్తవ్యంలో ఎలా నిలువగలవో వివరింప వీలుపడదు. దాన్ని గూర్చి నీవేమి చేస్తావు? అది నీ బాధ్యతయే అయ్యుంటుంది.